# సబితా ఇంద్రారెడ్డి హైడ్రాకు అడ్డుపడకుండా సహకరించాలి

- బడంగ్ పేట మున్సిపల్ లో ఆక్రమించిన వారందరూ బడా బాబులే
- 150 అడుగులు ఉన్న రేడియల్ రోడ్డును వంద అడుగులు తీర్మానం చేసింది ఎవరు
- ఇప్పుడు సర్కిల్ వద్ద వెడల్పుగా ఉంటే బాగుండాలి అంటే ఎలా
- ఎస్ ఎన్ డి పి నాల పరిష్కారం చేసే ఉద్దేశం ఎమ్మెల్యే కి లేదా
- నాలా నీరు పోకుండా ఎవరు అడ్డుపడుతున్నారు ఎందుకు పడుతున్నారో ఎవరికి ఏ తెలియదా
- బడంగ్ పేట మున్సిపల్ లో పార్కులు స్థలాలు కబ్జా జరుగుతుంటే ఏం చేస్తున్నారు
- మున్సిపల్ మేయర్ కమిషనర్ టిపిఓ స్పందించకపోవడం వల్ల హైడ్రా వచ్చింది
- మంత్రిగా ఎమ్మెల్యేగా ఉన్న సబితా ఇంద్రా రెడ్డి హయంలోని అన్ని అక్రమాలు
- గాయత్రి హిల్స్ మారుతీ నగర్ లో పార్కులు యేదేచ్ఛగా కబ్జా జరిగి అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే పట్టించుకోరా..
- ఎవరిని వదిలిపెట్టం అందర్నీ హైడ్రాతో లెక్క తేలుస్తాం
- బడంగ్ పేట బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి




విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న చెరుకుపల్లి వెంకటరెడ్డి

మహేశ్వరం, డిసెంబర్ 25, (ప్రజా కలం)

సబితా ఇంద్రారెడ్డి హైడ్రాకు అడ్డుపడకుండా సహకరించాలని బడంగ్ పేట బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి అన్నారు. నాదర్ గుల్ బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెరుకుపల్లి వెంకటారెడ్డి మాట్లాడుతూ బడంగ్ పేట మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ పార్క్,ఓపెన్ స్థలాలను బడా బాబులు తెలిసి కబ్జా చేశారని వారి పట్ల మున్సిపల్ మేయర్ కమిషనర్ డిపిఓ ఎవరు పట్టించుకోవడంలేదని దీంతో హైడ్రా జోక్యం చేసుకొని న్యాయం చేయడానికి ముందుకు వచ్చిందని హైడ్రా విషయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జోక్యం చేసుకోవద్దని అన్నారు. సామాన్య అమాయక ప్రజలు ఉంటే మినహాయింపు ఇద్దామని వెంకటారెడ్డి అన్నారు. కానీ ఇక్కడ బడా బాబులే తప్ప అమాయక ప్రజలు ఎవరూ లేరని ఆయన అన్నారు.2012లో ఈ ప్రాంతం బాగా అభివృద్ధి చెందుతుందని ఇక్కడ కాలనీలో జనాభా పెరుగుతుందని దృష్టిలో ఉంచుకొని రేడియల్ రోడ్డు ప్రతిపాదన చేశారు ఈ ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందుతుందని భవిష్యత్తులో ఇక్కడ వారతారకు ఇబ్బంది లేకుండా ఉంటుందని దృష్టిలో పెట్టుకొని మందమల్లమ్మ చౌరస్తా నుండి బడంగ్ పేట నాదరకు ఆదిబట్ల మీదుగా ఔటర్ రింగ్ రోడ్ వరకు రేడియల్ రోడ్డును ఏర్పాటు చేయాలని సూచించారు. 150 అడుగుల రోడ్డు వెడల్పుతో చేయాలని ఆలోచనతో రోడ్డు ప్రతిపాదించారు. కానీ ఇక్కడ అప్పటి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి 150 అడుగుల రోడ్డుతో ప్రైవేట్ వ్యాపారస్తులకు భారీగా నష్టపోతారని ప్రైవేట్ వ్యాపారస్తులకు లాభం చేయడానికి 100 అడుగుల చేసి బడంగ్ పేటలో తీర్మానం చేశారు. బడంగ్ పేటలో మున్సిపల్ కార్యాలయం గ్రంధాలయం, క్రీడా ప్రాంగణం 100 అడుగుల వరకు చేశారని అనుకున్నాం కానీ ఇప్పుడు అనుమతులకు పోతే 150 ఫీట్లకు తగ్గించి అనుమతులు ఇవ్వడం లేదని తెలిసింది మరి అలాంటప్పుడు రెండు మూడు సంవత్సరాల క్రితం తీర్మానం చేసి ఏం ప్రయోజనం ఎవరి కోసం తీర్మానం చేశారు. రోడ్డుకు ఇరువైపులా భారీ అక్రమ నిర్మాణాలు ఎలా వచ్చాయని ఇవన్నీ అప్పటి మంత్రి ఇప్పటి ఎమ్మెల్యేకు తెలియదా అని వెంకటారెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో బాగా వర్షాలు పడినప్పుడు ఇబ్బందులు అవుతున్నాయని ఎస్ఎన్డిపి నాలా అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసి సంవత్సరాలు గడుస్తున్నా ఎస్ఎన్డిపీ నాలా పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ లాగే ఉంది. నాలా నీరు పోకుండా పైన వారు కిందివారు నాలాను మట్టి పోసి పూడిచి వేశారు. ఇదంతా జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ అధికారులు కలిసి నాల పనులు ఎందుకు చేయడం లేదని వెంకటరెడ్డి ప్రశ్నించారు. అలాగే బడంగ్ పేట మున్సిపల్ పరిధిలో మారుతి నగర్, గాయత్రి హిల్స్ ఎక్కడ చూసినా పార్కు ప్రభుత్వ స్థలాలు ఓపెన్ స్థలాలు పూర్తిగా కబ్జా జరుగుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని మున్సిపల్ అధికారులకు ఎన్ని ఫిర్యాదులు వచ్చిన తమకు పట్టనట్టుగానే ఉంటున్నారు. ఇదంతా జరుగుతుందా ఎవరూ స్పందించడం లేదని హైడ్రాకు ఫిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన హైడ్రా అధికారులు బడంగ్ పేట మున్సిపల్ లో కబ్జా జరిగిన పార్కులు స్థలాలను పరిశీలించారు. వాటిని త్వరలో వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకునే విధంగా చేస్తామని చెప్పారని వెంకటారెడ్డి తెలిపారు. కానీ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అమాయకులు ఉన్నారంటూ హైడ్రాకు అడ్డు పడకూడదని వెంకటరెడ్డి సూచించారు. హైడ్రా తన పని తాను చేసుకుంటూ పోతుందని ఇందులో ఎవరు జోక్యం చేసుకోకపోవడం మంచిదని ఆయన అన్నారు. ఎస్ ఎన్ డి పి నాల పూర్తి కాకపోవడం అలా సమస్యలు వస్తున్నాయని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వెంటనే నాలా కు శాశ్వత పరిష్కారం పనులు చేయాలని కోరారు. ప్రభుత్వ పార్కులో గతంలో గాయత్రి హిల్స్ 19వ డివిజన్ లో మున్సిపల్ అధికారులు ప్రభుత్వం స్థలం అని బోర్డు నాటారు. కానీ అదే ప్రభుత్వం మున్సిపల్ పార్కు స్థలంలో ఇప్పుడు అక్రమ నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయి ఇది ఎవరికి కనిపించడం లేదా... అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే మున్సిపల్ కమిషనర్ మేయర్ టిపిఓ ఏం చేస్తున్నారని వెంకటరెడ్డి ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలపై బీజేపీ పార్టీ తరఫున పోరాటం చేస్తామని వెంకటారెడ్డి హెచ్చరించారు.

## భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న

# భారతజాతి గర్వించదగిన గొప్ప నేత అటల్ బిహారీ వాజ్‌పేయు





- అందెల శ్రీరాములు యాదవ్

మహేశ్వరం, డిసెంబర్ 25,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో 9వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై మహానేత అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ వాజ్‌పేయి దేశ రాజకీయాల్లో నైతిక విలువలకు పట్టం కట్టిన గొప్ప నాయకుడిని, ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడారని, ప్రధానిగా సైనిక శక్తిని, రక్షణ రంగాన్ని ఎంతగానో బలోపేతం చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా దేశం అభివృద్ధి చెందాలంటే రోడ్ల కనెక్టివిటీ ద్వారా అభివృద్ధి చెందుతుందని గ్రహించి ప్రధానిగా ఉన్నప్పుడు గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీ పెంచారన్నారు, జాతీయ రహదారుల రూపకల్పనలో తన ముద్ర మరువలేనిదని అన్నారు, వాజ్‌పేయి తన జీవితాన్ని జాతీయ భావ సిద్ధాంతానికి అంకితం చేసిన మహానుభావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేన, సాగర్ బ్యాంక్ డైరెక్టర్లు పెత్తుల పుల్లారెడ్డి, తోట ప్రతాప్ రెడ్డి, గిరిరాజు ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు రామ్ రెడ్డి, ఏనుగు మోహన్ రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, మర్రి అంజిరెడ్డి, జనగే రమేష్ యాదవ్, ఏనుగు సుధాకర్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, మంత్రి మహేష్, పెద్దయ్య ముదిరాజ్, నర్సింగ్ యాదవ్, తోట శ్రీకాంత్ రెడ్డి, యాతం వెంకటేష్, లాలం కొండల్ యాదవ్, శ్రీశైలం యాదవ్, కృష్ణ, ఏనుగు రాజిరెడ్డి, సామ రఘు, కందడి మల్లారెడ్డి, వంక ప్రభాకర్, బీజేవైఎం జిల్లా నాయకులు సాయి సంతోష్, ప్రణీత్ ముదిరాజ్, శ్రీకాంత్, వంశీ, విజయ్, నాయిని అశోక్ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో వాజ్పేయి జయంతి వేడుకలు

## రాజేంద్రనగర్ ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, డిసెంబర్ 25, (ప్రజా కలం)



రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ బిజెపి పార్టీ కార్యాలయంలో భరతమాత ముద్దుబిడ్డ భారతరత్నరాజకీయ రంగానికి మార్గదర్శకుడు, అనర్గళమైన వక్త, దేశ మాజీ ప్రధానమంత్రి స్ఫూర్తికి మూలమైన భారతరత్న 100వ జయంతి సందర్భంగా ఆయనకు అటల్ బిహారి వాజ్పేయి జయంతి వేడుకలలో రాజేంద్రనగర్ నియోజకవర్గం నియోజక ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకుల తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. మాతృభూమికి తన జీవితాన్ని అంకితం చేసి, దేశాభివృద్ధికి బాటలు పరిచి, ప్రపంచానికి భారత్ శక్తిని చూపించిన మహనీయుడి అడుగుల్లో నడుస్తూ సదా ఆ మహోన్నత వ్యక్తి స్మరణలోఅటల్ బిహారి వాజపేయి అని కొనియాడారు. సుపరిపాలను పెట్టింది పేరు,రాజకీయాల్లో అజాత శ్రతువు, ఎంతో మందికి స్ఫూర్తి ప్రదాత అటల్ బిహారి వాజపేయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి, వెంకట రమణ గుప్తా,నవారు మురళీధర్ రెడ్డి తలరి చిన్న జగన్,వల్లూరి శ్రీనివాస్, రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి,మోహన్,అనిల్ రెడ్డి, ప్. నందు, చందు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ చౌరస్తాలో వాజపేయి జయంతివేడుకలు

### మాజీ సింగల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి



మహేశ్వరం, డిసెంబర్ 25,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ చౌరస్తాలో భారతరత్న దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి 100 వ జయంతి వేడుకలు బీజేవైఎం మీర్పేట్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి కొత్త రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాజపేయ్ చిత్రపటానికి పూల మాల వేసి పండ్లు స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు, మాజీ సింగల్ విండో చైర్మన్ శ్రీ కోలన్ శంకర్ రెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ ప్రపంచం మెచ్చిన నేత అటల్ బిహారీ వాజ్ పేయ్ అన్నారు. నైతిక విలువలతో కూడిన రాజకీయాలు చేసి ఆదర్శంగా నిలిచిన నేత అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, ఇంద్రావత్ రవినాయక్,జిల్లెల అరుణ ప్రభాకర్ రెడ్డి , బిజెపి నేతలు విజయకుమార్, రాఘవేందర్ గౌడ్, భూషణం , రవీందరగౌడ్, అనిల్ , లత , ప్రభాకర్, రమేష్, కృష్ణకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మాలల ఐక్యవేదిక వ్యవస్థపక అధ్యక్షులు బేర బాలకిషన్



మహేశ్వరం, డిసెంబర్ 25,(ప్రజా కలం)

క్రిస్మస్ పండుగ సందర్భంగా సరూర్నగర్ పట్టణంలోని హెూలీ లార్డ్ చర్చ్ క్రీస్తు సంఘం చర్చలలో జరుగుతున్న క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథి గా తెలంగాణ మాలల ఐక్యవేదిక వ్యవస్థపక అధ్యక్షులు బేర బాలకిషన్ క్రిస్టియన్ సోదరులకు" శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూలీ లార్డ్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ పాల్ రాజ్ క్రీస్తు సంఘం చర్చ్ పాస్టర్ దేవ కృపానందం పాల్గొన్నారు.

## బజరంగ్ దళ్ త్రిశూల్ దీక్షలో పాల్గొన్న

## ధర్మ పరిరక్షణ నే విశ్వహిందూ పరిషత్ లక్ష్యం

- బజరంగ్ దళ్ చేస్తున్న కృషి అద్వితీయం
- అందెల శ్రీరాములు యాదవ్



మహేశ్వరం, డిసెంబర్ 25,(ప్రజా కలం)

విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ మహేశ్వరం జిల్లా ఆధ్వర్యంలో మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ శివగంగ రాజరాజేశ్వరి ఆలయ ప్రాంగణంలో నిర్వహించినటువంటి త్రిశూల్ దీక్షలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి నూతనంగా బజరంగ్ దళ్ చేరి త్రిశూల్ దీక్ష తీసుకున్న యువకులకు అభినందనలు తెలిపారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ గత 60 సంవత్సరాలుగా హిందూ సమాజాన్ని ఏకీకృతం చేస్తూ, లోక కళ్యాణం కోసం, సమాజ సేవ చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. విశ్వహిందూ పరిషత్ అయోధ్య రామ మందిరం కొరకు చేసిన పోరాటాలు మరవలేనివని గుర్తు చేశారు. అలాగే బజరంగ్ దళ్ చేపట్టిన త్రిశూల్ దీక్షతో యువతలో చైతన్యం వస్తుందని అన్నారు. గోహత్యలు, దేవాలయ విధ్వంసం, హిందూ మహిళలపై లవ్ జిహాద్ లను అరికట్టేందుకు బజరంగ్ దళ్ చేస్తున్న కృషి అద్వితీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ పెద్దలు, వివిధ క్షేత్రాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి

మహేశ్వరం, డిసెంబర్ 25, (ప్రజా కలం)




మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 13వ డివిజన్ మల్లాపూర్ లోని బాలాజీ నగర్ లో సుజనా ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలందరు శాంతి, సహనం, కరుణా కల్గి ఉండాలని బోధించిన జీసస్ మాటలు అనుసరించలని క్రిస్టియన్ సోదరి సోదరకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్ పాషా, స్టీఫెన్ కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.